క్లుప్తంగా

బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓకు సన్మానం



మాగనూర్: ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీపీ శ్యామలమ్మ అన్నారు. ఎంపీడీఓ సధాకర్‌రెడ్డి బదిలీపై మద్దూరుకు వెళ్తున్న సందర్భంగా గురువారం ఎంపీపీ, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీడీఓగా నాలుగు సంవత్సరాలకు పైగా ఇక్కడ విధులు నిర్వహించి మండల ప్రజల మన్ననలు పొందారన్నారు. మద్దూరులో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న శశికల బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, అమ్మపల్లి సర్పంచ్ పద్మమ్మ, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, జూనియర్‌అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, ఎపీఓ సత్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా వెంకటయ్య బాధ్యతల స్వీకరణ



నారాయణపేట రూరల్: ఎంపీడీఓగా వెంకటయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎంపీడీఓగా 2015 నుంచి 2020వరకు పనిచేసి కోస్గికి బదిలీపై వెళ్లారు. మూడేళ్ల తర్వాత తిరిగి పాతస్థానానికి బదిలీపై వచ్చారు. ఈ మూడేళ్ల కాలంలో సందీప్ కొంత కాలం ఎంపీడీఓగా విధులు నిర్వహించి నల్గొండకు వెళ్లారు. అప్పటినుంచి కార్యాలయం ఎంపీఓ రాజు ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేశారు. నూతనంగా వెంకటయ్య రావడంతో రాజును ఊట్కూర్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటయ్యను, బదిలీపై వెళ్తున్న రాజును కార్యాలయ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఇరువురిని శాలువాతో సన్మానించారు. వెంకటయ్య స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకుని చిన్నజట్రంలో నర్సరీని తనిఖీచేశారు.

ఎంపీడీఓగా రమేష్ కుమార్..



ఊట్కూర్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డీ.రమేశ్‌కుమార్ ఎంపీడీఓగా విధుల్లో చేరారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న కాళప్ప కోస్గికి బదిలీపై వెళ్లారు. రమేశ్‌కుమార్ నర్వ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి బదిలీపై ధన్వాడకు వెళ్లారు. పేట మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మినర్సింహారాజు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

నేటినుంచి చిల్డ్రన్స్ క్రికెట్ టోర్నీ

నారాయణపేట రూరల్: ఏటా ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని పీఈటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ క్రికెట్ టోర్నీ శనివారం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు రమణ తెలిపారు. పట్టణం, మండలంలోని 22 పాఠశాలలు పేర్లు నమోదు చేసుకోగా వారిని రెండు విభాగాలుగా విభజించి గ్రూప్–ఏ, గ్రూప్–బీ ద్వారా లీగ్ మ్యాచ్‌లు, క్వార్టర్, సెమిఫైనల్ నిర్వహించి ఇరు విభాగాల నుంచి వచ్చిన తుదిజట్లకు ఫైనల్ మ్యాచ్ నిర్వహించి విజేతలకు ట్రోఫీలను బహుకరిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9.30గంటలకు డీఈఓ రవిందర్ చేతుల మీదుగా తొలిమ్యాచ్ ప్రారంభమవుతుందని చెప్పారు. మొదటిరోజు మైనార్టీ గురుకుల – వైధికోన్నత, లిటిల్‌స్టార్స్–హంసవాహిని, ద్వారక–కాకతీయ, మార్కెట్ లేన్–శ్రీసాయి స్కూల్ జట్లకు మ్యాచ్‌లు జరుగుతాయని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నారాయణపేట రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మకు శుక్రవారం తపస్ ఉపాధ్యాయ సంఘం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శేరికృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీపీఎస్ పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, కార్యాలయ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరి నర్సింహ, నాయకులు శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

నేటినుంచి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

దామరగిద్ద: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల విభాగం కబడ్డీపోటీలను నిర్వహిస్తున్నట్లు శుక్రవారం హెచ్‌ఎం విశ్వనాథ్, పీఈటీ వెంకటప్ప తెలిపారు. వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు.



నారాయణపేటలో మహిళలతో వరలక్ష్మి వ్రతం చేయిస్తున్న అర్చకులు



శక్తిపీఠంలో సామూహిక వరలక్ష్మి వేడుక



ధన్వాడలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మివ్రతం

నారాయణపేట రూరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని కోటకొండ, అశోక్‌నగర్, సింగార్‌బేస్ శ్రీసరస్వతి శిశుమందిర్, కొల్లంపల్లి కేశవ శిశుమందిర్, హంసవాహిని పాఠశాలల్లో భక్తిశ్రద్ధలతో నోమునోచుకున్నారు. ఈ సందర్భంగా బిల్వపత్రి వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణులు మంత్రోచ్చరణల మధ్యపూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అదేవిధంగా పట్టణ శివారులోని లోకాయపల్లి లక్ష్మమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వత్రం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు.

మక్తల్: స్థానిక వాసవీమాతా కన్యకా పరమేశ్వరీ ఆలయంలో, సరస్వతీ శిశుమందిరంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు మంత్రోచ్చరణల మధ్య పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

ఊట్కూర్: స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు మంత్రోచ్చరణల మధ్య పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు భీంరాజ్, పాఠశాల కమిటీ సభ్యులు నర్సింహ, వెంకట్‌నారాయణ, జగన్నాథ్‌రావు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని భక్తమార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో గ్రామ మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి వాయనం ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షుడు మాకం వీరేష్‌కుమార్, వెంకట్రాములు, బాలప్ప, శ్రీనివాసులు, బాలయ్య, రాము, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట శిశుమందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



మక్తల్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ..



శక్తిపీఠంలో అమ్మవారి అలంకరణ

ఆకట్టుకున్న అష్టలక్ష్మి వేషధారణ

నారాయణపేట రూరల్ : స్థానిక శాతవాహన కాలనీలోని శ్రీహంసవాహిని స్కూల్‌లో విద్యార్థినులు అష్టలక్ష్మి వేషధారణతో వరలక్ష్మి వ్రత పూజలకు హాజరయ్యారు. ఎనిమిది మంది ఒక్కో అమ్మవారి వేషధారణతోపాటు వారికి సంబంధించిన ఆయుధాలతో వచ్చి ఎంతో ఆకట్టుకున్నారు. హెచ్‌ఎంలు రాజేష్‌కుమార్, కమిటీ సభ్యులు సంతోష్‌కుమార్, సుజాత, తిరుపతి, నర్సింహులు, శశికాంత్, టీచర్లు ఆనంద్, రవి, ఉదయ్, సంగీత, ప్రియాంక, సౌజన్య, కవిత, అమల, శిరీష పాల్గొన్నారు.



వేషధారణలో చిన్నారులు

ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరం



ఊట్కూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

నర్వ: ఈ నెల 26, 27 తేదీలలో కొత్తఓటర్ల నమోదుకు స్పెషల్ క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాజగణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలమేరకు రెండురోజుల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు కొత్త ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. పేర్లు, అడ్రస్‌లను సరిచుసుకోవాలని, ఎదైనా లోపాలుంటే సరిచేసుకోవాలని అందుబాటులో బీఎల్‌ఓలు ఉంటారని తెలిపారు. అవకాశాన్ని కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఊట్కూర్: బీఎల్‌ఓలు ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో బీఎల్‌ఓలు చేపట్టిన ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. మండలంలో లక్ష్మిపల్లి, ఊట్కూర్, ఒబ్లాపూర్ గ్రామాల్లో బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి వారి పేర్లను ఓటరు జాబితాను పరిశీలించాలని తెలిపారు. పేర్లు, చిరునామ తప్పులున్న సరిచేయాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు కొత్త ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్య, బీఎల్‌ఓలు భీంరావు, జయదేవి, పుష్పమ్మ, రమాదేవి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

మద్దూరు: ఓటర్ల జాబితాపై పరిశీలన కార్యక్రమం నేడు, రేపు అన్ని పోలింగ్ స్టేషన్లలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జయరాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేర్లు, అడ్రస్‌లను సరిచుసుకోవాలని, ఎదైనా లోపాలుంటే సరిచేసుకోవాలని అందుబాటులో బీఎల్‌ఓలు ఉంటారని తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..



నర్వ: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నామని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, డా.శంకర్, హన్మంతురెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు పార్టీలో చేరిన ఆయాపార్టీల నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాంకి వెంకట్‌రెడ్డి, ఫజల్, జగదీశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి రూ.3.52 కోట్లు మంజూరయ్యాయన్నారు. టీయూఎఫ్‌ఐడీసీని ఏర్పాటు చేసేందుకు రూ.5 కోట్లు విడుదల చేశారన్నారు. ఎల్లమ్మకుంటకాలనీలో వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశామన్నారు. అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పి ంచారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేష్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కమిషనర్ బాల్‌రాంనాయక్, శేఖర్‌రెడ్డి, ఏఈ నాగశివ, నాగిరెడ్డి, శివారెడ్డి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.




సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

ఆర్‌ఎంపీలకు వైద్య విజ్ఞాన సదస్సు

మక్తల్‌లో ఆర్‌ఎంపీలకు వైద్య విజ్ఞాన సదస్సును శుక్రవారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమస్థాయికి తగిన చికిత్సలు చేయాలన్నారు. ప్రజలకు స్థానికంగా సేవలను అందించాలని కోరారు. ఆర్‌ఎంపీల భవనం కోసం స్థలం అందజేసేందుకు తనవంతుగా కృషిచేస్తామన్నారు. రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులు, చక్రధర్, ప్రకాష్‌రెడ్డి, ఎల్లారెడ్డి, శివరామరాజు, వెంకటేష్, రామకృష్ణ, లింగారెడ్డి పాల్గొన్నారు.

నేడు బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన

మక్తల్: పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నూతన బొడ్రాయిలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు దంపతులు కూర్చొని హోమం జరిపించారు. శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బొడ్రాయి ప్రతిష్టాపన ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద కోనేరు దగ్గర నాలుగు చోట్ల బొడ్రాయి ప్రతిష్టిస్తామన్నారు.



అదనపు భవనం ప్రారంభం

నారాయణపేట రూరల్ : పట్టణంలోని ఎర్రగుట్ట సమీపంలోని కస్తూర్బా విద్యాలయంలో రూ.1.54కోట్లతో నిర్మించిన అదనపు గదులను శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యారంగ అభివృద్ధిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. బాలికల చదువు ఆగిపోరాదనే లక్ష్యంతో కేజీబీవీలను ప్రారంభించి పాఠశాల నుంచి ఇంటర్ కళాశాలలకు అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, డీసీడీఓ పద్మనళిని, ఎస్‌ఓ శ్వేత పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

నారాయణపేట రూరల్: సమస్యల సాధనకు ఐక్యంగా పోరాటం చేస్తే పరిష్కారం దొరుకుతుందని యూపీఎస్‌సీ నాయకులు అన్నారు. సెప్టెంబర్ 1న చేపట్టే చలో హైదరాబాద్‌కు సంబంధించి సన్నాహక సమావేశం శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య, నారాయణమ్మ, పోచయ్య, కొండయ్య, శ్రీశైలం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పీఆర్‌సీ కమిటీని వేసి జూలై 1 నుంచి ఐఆర్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఈటీ, పండిత్‌ల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రెడ్డప్ప, బాలాజి, సూర్యచంద్ర, భరత్, గజలప్ప, గోపాల్, రామకృష్ణ, నారాయణ, వాల్యానాయక్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



వృద్ధుడి మిస్సింగ్ : కేసునమోదు

నారాయణపేట రూరల్ : ఇటీవ నూతనంగా ఏర్పడిన రూరల్ పీఎస్‌లో వృద్ధుడి మిస్సింగ్ కేసునమోదైనట్లు ఎస్‌ఐ జయప్రసాద్ తెలిపారు. మండలంలోని లక్ష్మిపూర్‌కు చెందిన 70ఏళ్ల గజలప్పకు గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగ్గాలేదు. శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. ఉదయం చుట్టుపక్కల ఇండ్లలో, బంధువులు, స్నేహితుల వద్ద వెతుకగా ఆచూకి తెలియలేదు. దీంతో ఆయన కుమారుడు శివరాజ్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌ల అందజేత

మాగనూర్: దేశంలో తెలంగాణ తప్ప మరే రాష్ట్రంలో దివ్యాంగులకు రూ. 4016 పింఛన్ ఇవ్వడం లేదని, అత్యధిక పింఛన్ ఇస్తున్న ఏకైక తెలంగాణ మాత్రమే అని అమ్మపల్లి గ్రామ సర్పంచ్ పద్మమ్మ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో దివ్యాంగులకు పెరిగిన పింఛన్ ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రంలో పింఛన్ చాలా తక్కువ ఇస్తున్నారని తెలిపారు. ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మమ్మ, వార్డుమెంబర్స్ పరశివ, వెంకటప్ప, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు వెంకటేశ్, చిన్న కథలప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌ను అందిస్తున్న పద్మమ్మ

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

మాగనూర్: ఆశాకార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల వైద్యాధికారి వెంకటరమణకు సమ్మె వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయకుండా పారితోషికం పేరుతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ఆశాకార్యకర్తలకు రూ. 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న తహసీల్దార్ కార్యాలయం, 29న ఎమ్మెల్యేల ఇంటిఎదుట ధర్నా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు కృష్ణవేణి, అనంతమ్మ, డీవైఎఫ్‌ఐ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మండల వైద్యాధికారికి సమ్మె వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



మాట్లాడుతున్న శివమొగ్గ ఎమ్మెల్యే చెన్నబసప్ప

మరికల్: అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని కర్ణాటక శివమొగ్గ ఎమ్మెల్యే చెన్నబసప్ప అన్నారు. ప్రవాస్ యోజనలో భాగంగా ఆయన శుక్రవారం పేట నియోజకవర్గంలో పర్యాటించారు. ఈ సందర్భంగా మండలంలో బూత్‌స్థాయిలో పర్యాటించి పార్టీ ముఖ్యనాయకులు, క్యాకర్తలతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఐక్యమత్యంతో పనిచేస్తూ ప్రధాని నరేంద్రమోదీ అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ దేశంకోసం పుడితే బీఆర్‌ఎస్ మాత్రం ఒక కుటుంబం కోసమే పుట్టిందని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్‌ని నమ్మె పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. సర్వేల ప్రకారం చూస్తే బీఆర్‌ఎస్‌కు 25నుంచి 30స్థానాలు గెలుస్తాయని చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రైతుబంధు, రైతుబీమాతో అన్నిసంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సర్పంచ్ తిరుపతిరెడ్డి, రతంగపాండురెడ్డి, నర్సన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, వేణు, కొండయ్య, బసిరెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్‌ఎస్ కార్యకర్తలకే మంజూరు చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం బీజేపీ కలెక్టరేట్ ముట్టడి చేపట్టింది. ర్యాలీగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు స్థానిక వివేకానంద మున్సిపల్ పార్క్ వద్ద నిరసన వ్యక్తంచేసి కలెక్టరేట్‌వైపు దూసుకుని వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టుచేసి వాహనాల్లో స్టేషన్‌కు తరలించారు. నాయకులు మాట్లాడుతూ.. చేతివృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష సాయంతో పాటు గృహలక్ష్మి పథకం అర్హులకు దక్కడంలేదని వివరించారు. నిజమైన నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాసులు, జలంధర్‌రెడ్డి, సత్యాయాదవ్, భాస్కర్, నర్సింహులు, గోవర్ధన్, ఉమేష్, మధన్, వెంకట్రాములు, భరత్, రఘు పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరీకి తరలిన నాయకులు



మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు



యుద్ధభేరీకి తరలివెళ్తున్న యాదవులు

కోస్గి/మద్దూరు/మరికల్: హైదరాబాద్‌లో నాగోల్‌లోని నిర్వహించే యాదవ యుద్ధభేరీ సభకు కోస్గి, మద్దూరు, మరికల్ మండలాల యాదవులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యుడు బస్వరాజ్ మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన యాదవులకు 22 ఎమ్మెల్యే, 3 లోక్‌సభ, 2 రాజ్యసభ, 7 ఎమ్మె ల్సీసీట్లు అన్ని పార్టీలు కేటాయించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటుచేసి 18శాతం నిధులు కేటాయించాలని, జనగణనలో కులగణన చేపట్టాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దుచేయా లని, తదితర డిమాండ్లసాధన కోసం యుద్ధభేరీ నిర్వహించినట్లు తెలిపారు. యాదవులు యాదగిరి, లాలప్ప, రాములు, జిల్లా నాయకులు రఘువీర్ యాదవ్, కృష్ణయ్య, గోపాల్, చంద్రన్న, మల్లేష్, రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నారాయణ



కోస్గి: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గుండుమాల్‌కు చెందిన కొత్త నారాయణను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రకటించారు. 35ఏళ్లుగా బీజేపీ కార్యకర్తగా మండలాధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ ఎదుగుదలకు కృషిచేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. పదవీ రావడానికి కృషిచేసినా రాష్ట్ర కో–శాధికారి శాంత్‌కుమార్, నాగురావ్ నామాజీ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌కు ధన్యావాదాలు తెలిపారు.

పారదర్శకంగా కేసుల విచారణ : డీఎస్పీ



ఆత్మకూర్: పోలీస్‌స్టేషన్లలో నమోదైన ప్రతి కేసును పారదర్శకంగా విచారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని డీఎస్పీ ఆనంద్‌రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఠాణాను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగేలా పనితీరు ఉండాలని సూచించారు. న్యాయాధికారుల వద్ద సమన్వయం పాటిస్తూ న్యాయస్థానం నుం చి త్వరగా తీర్పు వెలువడేలా చూడాలన్నారు. మిస్సింగ్ కేసులపై దృష్టి సారించాలని, దర్పన్ యాప్‌ను వినియోగించాని కోరారు. నిత్యం డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని.. వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకో వాలన్నారు. సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలని, నేరాలు జరిగే, శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



నారాయణపేట: పట్టణంలోని 23వ వార్డులో శుక్రవారం ఆ వార్డు ఎంఐఎం కౌన్సిలర్ మహ్మద్ తఖీచాంద్ చేతుల మీదుగా ఐదు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా పంపిణీచేస్తున్న ఈ మొక్కలను ఇంటిపరిసర ప్రాంతాల్లో నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.